WLC15-1-4-TE

# దేవుడున్నాడా? దేవుడున్నాడు అనుటకు రుజువులు - కార్యక్రమం 4

**అనౌన్సర్:** ఈ రోజు John Ankerberg Showలో దేవుడున్నాడనే అంశాన్ని ప్రజలు నమ్మకుండా అడ్డంపడుతున్న విషయం ఏమిటి? ప్రేమమయుడు, బలవంతుడైన దేవుడు, ఈ లోకంలో ఇంత అవినీతిని, భాధలను ఎందుకు అనుమతిస్తున్నాడనే ప్రశ్న వలన ఈ సమస్య ప్రారంబభమవుతున్నదని పలువురు చెపుతున్నారు.

**అనౌన్సర్:** ఈ సమస్యలోని కలవరపరచే అంశాల్ని, జ్ఞానయుక్త మైన అంశాల్ని చర్చించ బోతున్ననేటి మన అతిధి, వేదాంతి Dr. William Lane Craig, మన తరంలో ఉత్తమ శ్రేణి పండితునిగా పలువురిచే పరిగణించబడుతున్నాడు. Dr. Craig, ఇంగ్లండ్ లోని Birminghamయూనివర్సిటీలో ఫిలసఫిలో Ph.D.పట్టాన్ని, Munich యూనివర్సిటీలో Doctor of Theology డిగ్రీని పొందిన వ్యక్తి John Ankerberg ప్రత్యేక కార్యాక్రమానికి మిమ్ములను ఆహ్వానిస్తున్నాం.

****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మా ప్రోగ్రాంకు ఆహ్వానిస్తున్నాము. పేరు John Ankerberg మాతో కలుసుకున్నందుకు Thanks క్రైస్తవ దేవుణ్ణి అంగీకరించకుండా అనేక మందిని ఆపు చేస్తున్న ఒక ముఖ్యమైన ప్రశ్నను, గురించి నేడు చర్చించ బోతున్నాము. అది అవినీతి, భాధలను గురించిన సమస్య . ఆ సమస్య ఇది ప్రేమామయుడు, బలవంతుడైన దేవుడు, లోకంలో ఇంత అవినీతిని, బాధలను ఎందుకు అనుమతిస్తున్నాడు .

ఈ నాటి మన అతిధి ప్రపంచంలోని ప్రధాన ఫిలాసఫర్ లలో ఒక రైనా, Dr. William Lane Craig. And, Dr. Craig, ఈ ప్రశ్నకు మీరేమని జావాబు నిస్తారో వివరించండి.

డా. విల్లియం లేన్ క్రైగ్: జాస్, ఈ అంశాన్ని గురించి మనం చదివిస్తే , మొదట అవినీతికి సంభందించిన జ్ఞానయుక్త మైన  సమస్యకు భావాలకు  సంభందించిన   సమస్యకుమధ్య నున్న వ్యత్యాసాన్ని జాగ్రత్తగా పరిశీలించు కొనాలి.  అవినీతికి సంభందించిన  జ్ఞానయుక్త మైన  సమస్య, ఈ లోకంలో దేవుడు అవినీతి రెండు కలసి ఉండడాన్ని హేతు బద్ధంగా ఎలా వివరించాలని చూస్తుంది. ఇక, మానసిక సమస్య, తమకూ, ఇతరులకూ అత్యంత కష్టాల్నికలిగిస్తున్న దేవుని ద్వేషించ కుండా, ఎలా ఉండ గలమనే సమస్యకు సంబంధించినది. ఈ వ్యత్యాసాన్ని కనుగోటంచాలా ముఖ్యమనుకుంటున్నాను.

ఎందుకంటే అవినీతి సమస్యతో మానసికంగా కృంగిపోతున్న వ్యక్తికి జ్ఞానానికి సంభందించిన సమస్య ఎలాంటి ఆసక్తిని కలిగించ కుండా, అతడు దాన్ని నిర్లక్యం చేసే స్థితి రావచ్చు అంతే కాకుండా, మానసిక సమస్య యొక్క జావాబు, దాన్ని కేవలం వేదాంతపరమైన ప్రశ్నగా మాత్రమే తలుస్తున్న వారికి, ఇది వేదాంత పరంగా ఎక్కువ ప్రాధాన్యత లేని అంశంగా కనిపించే అవకాశం కూడా అధికంగానే ఉన్నది,కనుక, నిజంగా అనేకులు అవినీతికి సంభందించిన మానసిక సమస్య తోనే గాని జ్ఞానపు సమస్యతో వ్యవహరించడం లేదను కుంటున్నాను . ఐతే ఈ రెండిటిని మనం పరిశీలించాలి. ఎందుకంటే ప్రజలీ సమస్య జ్ఞానానికి సంబంధించిన దనుకుంటున్నారు. ఈ అభి ప్రాయం తప్పని మనం నిరూపించగలిగితే, తర్వాత మూలకారణం లోకి, అనగా మానసిక సమస్యలోకి వెళ్లడం వీలవుతుంది.

డా. జాస్ ఆంకర్ బర్గ్:    :  జ్ఞాన యుక్త మైన సమస్యతో చర్చను  ప్రారంభిమచుకుందాం.

జ్ఞా డా. విల్లియం లేన్ క్రైగ్: న యుక్త మైన సమస్యను మరల మనం రెండు భాగాలుగా విభజించ గలం. ఈ వ్యత్యాసాన్ని తప్పక పరిశీలించాలి.హేతుబద్ధమైన వాదం , నమ్మదగిన వాదం .ఈ సమస్యలో, హేతుబద్ధమైన వాదం, దేవుడు, అవినీతి కలసి ఉండటం కచ్చితంగా అసాధ్య మని భోదిస్తున్నది. ఈ రెండు, కదలించ బడని వస్తువు, అడ్డగించరాని శక్తి వంటివి. ఒకటి ఉన్నట్లైతే, మరొకటి ఉండటంకుదరదు. ఈ లోకంలో అవినీతివేదనలు ఉన్నాయి గనుక దేవుడు ఉండటం కుదరదని మనం తలంచాలి. దానికి మారుగా, బహుశ జరగవచ్చుననే వాదం, దేవుడు, అవినీతి కలసి ఉండటం, సాధ్యమేనని చెపుతున్నది. సరే, మేము దాన్ని ఒప్పుకుంటున్నాం. ఐనప్పటికీ, ఈ విధంగా జరగడమనేది చాలా కష్టం. ఈ లోకంలో ఉన్న అవినీతి నీ బాధలను చూస్తే దేవుడు ఉండటమనేది చాలాకష్టం.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఔను . మొదటి దాన్ని చెప్పండి.

డా. విల్లియం లేన్ క్రైగ్: అవినీతి సమస్యకు సంబంధించిన హేతుబద్ధమైనవాదం ఏమని చెపుతున్న దంటే, ఈ రెండు ప్రతిపాదనలు ఒక దానికొకటి పొంతనలేని వంటున్నది. ప్రేమామయుడైన దేవుడు ఉన్నాడు, అవినీతి కూడా ఉన్నది. అవినీతి, వేదన భాధలు లోకంలో ఉన్నాయి గనుక, ప్రేమామయుడైన దేవుడు లేదని మనం తలంచుకోవాలి.అవినీతి సమస్యలోని హేతు బద్ధమైన వాదం ఇది. జాస్, ఈ వాదం లోని సమస్య ఏమంటే, ఈ రెండు ప్రతిపాదనాలకు మధ్య ఒక హేతు బద్ధమైన వ్యత్యాసాన్ని ఇప్పటి వరకు ఎవ్వరూ చూపించ లేక పోయారు ఒకటి అవినీతి సమస్య హేతుబద్ధమైన వాదం ఇది. జాస్, ఈ వాదం లోని సమస్య ఏమంటే, ఈ రెండు ప్రతిపాదనలకు మధ్య ఒక హేతుబద్ధమైన వ్యత్యాసాన్ని ఇప్పటి వరుకు ఎవ్వరూ చూపించ లేక పోయారు. ఒకటి ఉంటే మరొకటి ఉండదనేందుకు వీల్లేదు.కనుక, ఈ రెండు ప్రతిపాదనలు పరస్పరం వ్యతిరేక మైనమని నాస్తికుడు చెపుతున్నాదంటే, వ్యతిరేకత వాటిలోపల అణగిఉన్నదను కోవాలి. ఎందుకంటే అది

స్పష్టంగా బైటకు కనపడటం లేదు. అలాగైతే, దానిలోని వ్యతిరేఖతను బైటకు తెచ్చి దాన్ని స్పష్టంగా చూపించే కొన్ని సంగతుల్ని అతడు ఊహించుకుంటున్నడన్నామాట. దీనిలోని సమస్య ఏమంటే, ఇ నాస్తికుడు గాని, ఏ వేదాంతి గాని దెగి ఉన్న ఆ అంశాలను వ్యతిరేకత లోంచి వెలుపలికి తీసుకు వచ్చి దానిని బాహాటంగా చూపించడం లో ఇతవారకు ఎలాంటి విజయాన్ని సాధించ లేక పోయారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : Bill, మనం మరొక అడుగు ముందుకు వెళ్లి, లోకం లో దేవుడు, అవినీతి ఉండటం సాధ్యమేనని హేతువాదం ప్రకారం నిరూపించాగలమాన్నారు . మీరు ఆ అనిని ఎలా చెయ్యగలరు?

డా. విల్లియం లేన్ క్రైగ్: ఔను, ఇది సాధ్యం కాదని నాస్తికులు నిరూపించ లేక పోవడమే కాదు ఇది సాధ్యమేనని మేము కచ్చితంగా నిరూపించగం దేవుడు సర్వశక్తిమం తుడు, సమస్తం తెలిసిన వాడు మరియు అవినీతి లోకంలో ఉన్నది అనే మూడవ అంశాన్ని మేము జోడిస్తే చాలు.

దానికిసంబంధించినవాదం ఇది అవినీతినీ భాదల్ని అనుమతించ డానికి దేవునికి మంచి కారణాలున్నాయి . ఇలాంటి సిద్దాంతం నిజమయ్యే అవకాశమున్నట్లయితే, దేవునితో పాటు ఈ లోకంలో అవినీతి, భాధలు ఉన్నాయనడంలో ఎలాంటి అసంగతం కనిపించడం లేదని నమ్మ గలము. కనుక ఈ లోకంలో అవినీతిని, కష్టాలను అనుమతించడానికి దేవునికి తగిన కారణాలున్నాయని నిరూపించే అతి బరువైన భారం ఇప్పుడు నాస్తికుని పైన పడింది. ఐతే ఇలా నిరూపించడం, హేతువాదపు రీత్యా పూర్తిగా అసంభవం .

ఆసాక్ష్యాధారపు బరువును ఇప్పటి వరకు ఏనాస్తికుడు విజయవంతంగా భరించ లేక పోయాడు. కనుక నేనీ రోజు మా ప్రేక్షకులకు చెప్పడానికి ఎంతగానో సంతోషిస్తున్నాను పండితులందరూ, నాస్తిక వాదాన్ని బలపరచే వేదాంతులు కూడా ఈ లోకంలోని భాధలు, కష్టాలకు మధ్య హేతువాద పరంగా పొంతన లేమి అనేదేమీ లేదు .

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఔను వేదాంత పండితులు ఈ తీర్మానానికి ఎందుకు వచ్చారో అకారణాన్ని ప్రజలు తెలుసుకోవాలను కుంటే, వారు మీరు వ్రాసిన, *Reasonable Faith*, ను చదవాలి. అన్నిట్ని వివరించారు, చక్కని పుస్తకం. ఐతే ఇప్పుడు మరింత లోతైన సమస్యను చూద్దాం అవినీతి లోంచి వచ్చే సమస్యను గమన్నిద్దాం. ఎందుకిది మరింత కష్టమైనది .

డా. విల్లియం లేన్ క్రైగ్: సరే. ముగింపు తేలికగా ఉండటం దీనికి కారణం కావచ్చు. నమ్రతగా వాదించినప్పుడు మన అంశాన్ని నిరూపిండం సులభమౌతుంది. కనుక ఈ సమస్య, " నిజమే, దేవుడు, అవినీతి కలసి ఉండటం హేతువాదం ప్రకారం సాధ్యమే. ఐతే జరుగుతుంద నేనమ్మకం లేడంతున్నది. ఈ లోకంలో ఉన్న కష్టాలను దృష్టిలో పెట్టుకుని చూస్తే సర్వ శక్తి మంతుడు, ప్రేమామయుడైన దేవుడు ఉండటానికి వీల్లేదు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మంచిది. Bill, ఈ లోకంలో భాధలు కష్టాలున్నప్పటికి దేవుడు ఉన్నాడని చెప్పడానికి మూడు ప్రధానమైన కారణాలున్నాయని మీరు మాకు చెప్పారు.

డా. విల్లియం లేన్ క్రైగ్: ఔను. ఈ లోకంలో ఉన్న భాధలు, కష్టాలను బట్టి దేవుడు ఉండటం అసభావమని చూపించే సాక్ష్యాధారాల బరువును ఇప్పటికీ నాస్తికుడు భరించ లేక పోతున్నాడను కుంటున్నాను. దీన్ని చేయలేక పోవడానికి మొదటి ముఖ్యకారణం ఈ లోకంలో మనం చూస్తున్న కష్టాలకు, భాధలకు తగిన కారణాలను దేవుడు చూపించ లేదని చెప్పడానికి. తగిన మనోపరిణితి, జ్ఞానం మనకు ఇంత వరకు లభించలేదనేది అకారణం. అల్పమైన మనష్యులంగా, జ్ఞానం లోను, అవగాహన లోను, కాలంలోను మనం కొన్ని

పరిమితులలో ఉన్నాం. ఈలోకంలోకి అవినీతిని భాధలను అనుమతించడానికి దేవునికి ఉన్న కారణాలను మన పరిమిత జ్ఞానం అంగీకరించక పోవచ్చు ఆయన అనంతు డైన దేవుడు, చరిత్ర అంతాన్ని ఆయన ప్రారంభం నుండి చూసి, తన దైవిక సంకల్పం ప్రకారం సమస్తం జరిగేలా చేస్తాడు. ఈ లోకంలోకి అవినీతిని, భాధలను అనుమతించడానికి దేవునికి ఉన్న కారణాలను మన పరిమిత జ్ఞానం అంగీకరించక పోవచ్చు. ఆయన అనంతుడైన దేవుడు, చరిత్ర అంతాన్ని ఆయన ప్రారంభం నుండి చూసి, తన దవీక సంకల్పం ప్రకారం సమస్తం జరిగేలా చేస్తాడు. ఈ లోకంలోకి అవినీతిని, భాధలను అనుమతించడానికి దేవునికి ఉన్న కారణాలు మనకున్న పరిమిత జ్ఞానం తో అర్థం చేసుకోడానికి మరొక వందసంవత్సరాలు కూడా పట్టవచ్చు అనగా మరో శతాబ్దాం పట్టవచ్చు.

మనవ చరిత్ర లో జరుగుతున్న ప్రతిపని కూడా, అది ఎంత చిన్న దైన, అది కాలంలో, రోదసిలో అల్పులమైన మన ఎడల, చరిత్రలో మన మెన్నడు ఎదురుచూడని నీటిపైన వచ్చే చిన్న అలల వంటి ప్రభావాన్ని కలిగిస్తుంది ఈ ప్రభావాన్ని వివరించాలంటే, వేగంగా అభివృద్ధి చెందుతున్న గందరగోళపు సిద్దంతమనే, ఆధునిక సైన్సు క్షేత్రంలో, ఆఫ్రికా అరణ్యాలలో ఎక్కడో ఎండిన పుల్లపై కుర్చున సీతాకోక చిలుక రెక్కల కదలికల వంటి చాలా అల్పమైన సంఘటన, లోంచి వచ్చిన శక్తి తర్వాత ఎప్పుడో అట్లాంటిక్ సముద్రం పైన భయంకర తుఫానును సృష్టిస్తుందని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ఐతే ఆ చిన్న సీతాకోక చిలుకను చూస్తున్న వారు ఇలాంటి పరిణామాన్ని కలలో కూడా ఉహించలేరు. సరే, అదేవిధంగా, లోకంలో ఒక అమాయకుడు క్రురంగా హత్యచేయబడితే, చిన్న పాప లుకేమియతో చనిపోతే ఈ చిన్న అలప్రభావం చరిత్రలో కనపడుతుంది. కనుక దేవుడు అనుమతించిన ఈ సంఘటనల కారణాల్ని మనం మన జీవిత కాలంలో కనుగొన లేక పోవచ్చు. ఈ కారణాలు ఎంతో సంక్లిష్టమైనవీ గనుక వాటిని ఊహించడం అసాధ్యం కావచ్చు.

కనుక , చారిత్ర మొత్తంలో, మన వాలి అంతటి మీను దేవుడు కుమ్మరిస్తున్న అద్భుత కృపను, ఆయన ముందుగానే సంకల్పించిన విధంగా మనల్ని నడిపిస్తున్న తీరును పరిశీలించినప్పుడు, ఈ లోకంలో మనం నేరుగా చూస్తున్న అవినీతినీ, భాదల్ని కలిగించ డానికి దేవునికి తగినంత బలమైన నైతిక కారణాలేవీ లేవని, చెప్పడం వలన ప్రయోజన మండదని మీరు గుర్తించ గలరనుకుంటాను .

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఈ లోకంలో అవినీతి భాధలున్నపటికి దేవుడు ఉండటం సాధ్యమేమని మీరు చెప్పడానికి రెండవ కారణం ఈ లోకంలో అవినీతి ఉండ టాన్ని అంగీకరించే కొన్ని లేఖనాలు బైబిలు లో వ్రాయ బడినయన్నారు. వాటిలో సంబంధమేమిటి?

క్రై డా. విల్లియం లేన్ క్రైగ్: స్తవుల దేవుడున్నటైతే ఈ లోకంలో అవినీతి ఉండటం సాధ్యమేనని సూచించే, అనేక లేఖనాలు వచనాలు మనకు బైబిల్గ్రంథంలో కనిపిస్తాయి. దీని అర్ధమేమిటంటే

క్రైస్తవ సిద్దాంతం, ఈ లోకంలో అవీనీతి, భాధలు సహజమేనని భోదిస్తున్నది.ఐతే, ఇలాంటి కొన్ని సిద్ధంతాలని గమనిద్దాం. మొదటి సిద్దాంతం, ఈ లోకంలో మనవ జీవిత లక్ష్యం, కేవలం సంతోషం మాత్రమే కాదు. దేవుని గురించి తెలుసుకోవాలి. భాధలున్నాయనే సమస్యకు ఇవ్వబడిన కారణం కష్టమైనదిగా ఎందుకు కనిపిస్తున్నదంటే, దేవుడున్న ట్లైతే, మనం ఈ లోకంలో కష్టాల్లేకుండా సంతోషంగా జీవించాలని తలుస్తూ ఉంటాం.

తన మనవ పెంపుడు జీవులు వృద్ధి చెందడానికి. మంచి స్థలాన్నేర్పరచడమే దేవుని పని అంటాం.ఐతే క్రైస్తవ దృక్పథంలో ఇది తప్ప మనం దేవుని పెంపుడు జీవులం కాదు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఔను

డా. విల్లియం లేన్ క్రైగ్: ఈ లోకంలో సంతోషంగా జీవించడమనేదే మానవ లక్ష్యం కాదు. దేవుని గురించి మనం పూర్తిగా తెలుసుకుంటే, అది మనకు పరిపూర్ణతను, మానవసంతోషాన్ని అందజేస్తుంది. ఈ లోకంలో ప్రజలు చేసే అనేక పాపాలు మానవులకు సంతోషాన్ని కలిగిస్తాయని చెప్పడానికి వీలులేదు.ఐతే అవి దేవుని గురించి లోతుగా తెలుసుకోవడానికి మనకు ఉపయోగపడవచ్చు. ఈ లోకంలో ఉన్న అవినీతి, కష్టాలు మూలంగా దేవుడు ఈ పాపాలను, ప్రజలు తనను గురించి మరింత బాగాతెలుసుకోడానికి ఉపయోగించుకుంటున్నాడని చెప్పవచ్చు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఔను . దేవుడిని, ఆయన సంకల్పలను ఎదిరించి తిరిగ బడటమే బైబిలు సంబంధిత రెండవ కారణామన్నారు.

డా. విల్లియం లేన్ క్రైగ్: నిజమే. మానవాళి ఆత్మ పరంగా దేవుని సంకల్పాలను వ్యతిరేకిస్తూ ఉన్నది. మనిషి నీతిని విసర్జిస్తున్నాడు. మనిషి అవినీతి లోను పాపాల లోను పూర్తిగా మునిగి పోయాడు. ఒకని యెడల మరొకడు నేడు ఈ లోకంలో చూపిస్తున్న అమానుష్యత్వం, మానవాళి ఆత్మ బాటలో దారితప్పి పోయి, దేవుని దూరంగా తొలగి పోతున్నదని స్పష్టంగా తెలుపుతున్నది. దేవుడు దీన్ని అపుచేయడని బైబిలు చెపుతున్నది. అవినీతిని ఆయన కొకసగానిస్తడు. దేవుని క్షమాపణ, శుద్దికరణ, రక్షణలు మనకు ఎంత అవసరమో ఇది తెలుపుతున్నది.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఔను, కనుక, బైబిల్ చదివే క్రైస్తవులు లోకంలో ఈ పాపాన్ని చూసి ఆశ్చర్య పోవడం లేదు.

డా. విల్లియం లేన్ క్రైగ్: లేనేలేదు. అంతే కాకుండా, మనం దేవునికి దూరానికి దూరమైపోవడం చూసి లోకంలో పాపం తప్పక ఉంటుందని ఎదురుచూస్తున్నాడు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : దేవుని గురించిన జ్ఞానం, నిత్యజీవానికి తీసుకు వెళ్ళు తుందని, ఇది చాల ముఖ్యమైన మూడవ బైబిల్ సిద్ధాంత మని మీరున్నారు .

డా. విల్లియం లేన్ క్రైగ్: ఇది నిజంగా చాలా ముఖ్యమైనది. జీవితం ఇంతటితో ముగిసిపోదు .బైబిల్ దృక్పధంలో, ఇది మనల్ని దేవుని నిత్యమైన విందు భోజనశాలకుముందున్న చిన్న ఇరుకు మత్రమే. ఈ లోకంలోని భాధలను, కష్టాలను ఎటతో ధైర్యంగా దేవునిపై ఆధారపడి ఎదిరించి నిలిచిన ప్రజలందరు, ఈ జీవితాన్ని వెనక్కి తిరిగి చూసి, పరలోకంలో ఇప్పుడు వారు అనుభవిస్తున్న ఈ సుఖ సంతోషాలను పొంద డానికోసం ఈ లోకంలో భాదల్ని అనేక లక్షల సార్లు అనుభవించ వచ్చు నంటారు.

అపోస్తాలుడు పౌలు జీవితంలో పలుమార్లు ఎన్నో ఘోరమైన శ్రమలను అనుభవించాడు.ఐనను, కావున మేము అధైర్య పడము. మేము దృశ్యమైన వాటిని చూడక అదృశ్యమైన వాటినే నిదానించి చూచుచున్నాము గనుక క్షణమాత్రముండు మా చులకని శ్రమ మకోరకు అంత కంటకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును మా అందరి మనసులలో కలుగ జేయుచున్నది.ఏలయనగా ద్రుష్యమైనవి అనిత్యములు. అదృష్యమైనవి నిత్యములు అని అతడన్నాడు.

ఈ లోకంలో కలుగు భాధలకు కష్టాలకు బదులుగా దేవుడు తన బిడ్డలకు పరలోకంలో అందజేసే నిత్యమైన మహిమ భారము అధిక మైనదని అపోస్తాలుడు పౌలు ఉహించి రాస్తున్నాడు. పరలోకాపు మహిమ భారపు బరువు అధికం గనుక దానిని ఈ లోకపు భాదాలతో పోల్చడం కుదరదంటున్నాడు. దీన్ని ఆలోచించి

చూడండి.దేవునితో నిత్యత్వంలో ఎంత ఎక్కువ కాలం గడిపితే ఈ లోకంలో మనం అనుభావిచిన కష్టాలు భాదల ప్రభావం అంత తక్కువగా కనిపిస్తుంటుంది. అందుకే పౌలు దానిని క్షణకలముండు మచులక్ని శ్రమ అన్నాడు. అతడు శ్రమ పడిన వారిని గురించి నిర్లక్ష్యంగా మాట్లాడటం లేదు.  తీవ్ర శ్రమలను అతడు అనుభవించాడు.ఐతే పరలోకపు వెలుగులో  నుండి పరశీలించి చూస్తే, దేవుడు తన బిడ్డలకు పరలోకంలో అందించే దీవేనల్ని ఈ లోకపు శ్రమలతో పోల్చడం కుదరదని అతడు గ్రహించాడు.

డా. జాన్ ఆంకర్ బర్గ్:     :  దేవుని గురించిన జ్ఞానానికి సంభందిచిననాలుగవ బైబిల్ కారణం లెక్కించరానిమేలులు అన్నారు.వివరించండి.

డా. విల్లియం లేన్ క్రైగ్: నేనిప్పుడు చెప్పిన వాక్యభాగంలో పౌలు ఈ అంశాన్ని కూడా ప్రస్తావించాడు మనకు పరలోకంలో లభించబోయే దీవేనల్ని ఈ లోకంలో మన మనుభవించినకష్టాలతో పోల్చి చూడ కూడదన్నాడు.అనంత మైన మంచి తనానికి, ప్రేమకు ఆధార భుతుడైన దేవుని తెలుసుకోవాలి. ఈలోకపు శ్రమలను దానితో పోల్చి చూడకూడదు. కనుక దేవుని తెలుసుకున్న వ్యక్తి అతడెన్నికష్టాలననుభవించిన, అభాధ ఎంత ఘొరమైనదైనా దేవుడు నాకు మేలు చేశాడన గలడు. ఎందుకంటే, దేవుడు ఎంతో మంచివాడని అతడికి తెలుసు.

ఈ నాలుగు క్రైస్తవ సిద్దాంతాలు , ఈ లోకంలో అవినీతి, భాధలున్నందుకు దేవుడు ఉంటం అసాధ్యమని కొందరు పండితులుచెప్పుతున్న మాటను ఎంతోగానో బాలహిన పరుస్తున్నాయి.కనుక ఈ వాదాల నన్నిటిని పరిశీలిస్తే ఈ లోకంలో ఉన్న అవినీతి భాధలను బట్టి క్రైస్తవ దేవుడు లేడనిచెప్పడానికి వీలు లేదనిపిస్తుంది.

అంతే కాకుండా, క్రైస్తవ దేవుడుండడాన్ని బట్టి మనం ఈ లోకంలోని అవినీతిని, భాదల్ని చూడడానికి తగిన అవకాశాలు లభిస్తున్నాయను కుంటున్నను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : సరే, Bill,ఇప్పుడు మనం వెనక్కెళ్ళి మూడవ అంశం ప్రకారం దేవుడు ఉన్నప్పటి కి ఆయన ఈ లోకంలో అవినీతిని ఎందుకు అనుమతిస్తున్నాడనే విషయాన్ని గురించి కొంచెం లోతుగా పరిశీలిందాం

**డా. విల్లియం లేన్ క్రైగ్:** మంచిది. దేవుడు ఉండే అవకాశం లేదని నాస్తికులు చెప్పిన వెంటనే, దేనికి సంబందించిఅవకశం లేదని చెప్పుతున్నారని మనం వారిని అడగాలి.చూడండి అవకశాలనేవీ ఎల్లప్పుడు నేపధ్యంపు సమాచారం తో జత పడి ఉంటాయి. ఉదాహరణకు, Sven, SWEDENలో పుట్టిన యువకుదనుకుందాం Swedishయువకుల్లో 90 శాతం మంది మంచులో స్కైయింగ్చేస్తారనుకుందాంకనుక ఈ నేపధ్య సమాచారాన్ని కలిపి ఆలోచించి చూస్తే Sven,కూడా స్కయర్ఉండే అవకాశాలుఎక్కువగానే ఉన్నాయి. ఐతే, Sven కు ఒక కలినీ ఒక చేతినీ సర్జరీలో తొలగించారని మీకు ఇపుడు అదనపు సమాచారం లభించినడనుకొండి.SWEDENలో ఇలాంటి వాళ్ళల్లో 95శాతం స్కయింగ్ చేయరు . కనుక ఈ కొత్త నేపధ్య సమాచారాన్ని జోడించి మనం ఆలోచించి చూస్తే Sven స్కయింగ్చేసే అవకాశం చాలా తక్కువ. కనుక, దేవుడు ఉండడానికి అవకాశం లేదని మీతో ఎవరైనా చెపితే " దేనికి సంభందించి ఇలాంటి అవకాశం లేదంటున్నారనిఅడగాలి. లోకంలోని అవినీతినీ, భాదల్ని బట్టి చెపుతున్నారా? చూడండి. మీ నేపధ్యపు సమాచారంలో దీన్ని మత్రమే చుస్తున్నట్లయితే, దేనికి సంభందించి మాత్రమే పరిశీలిస్తే దేవుడు లేదనిపించడంలో ఎలాంటి ఆశ్యర్యం లేదు. ఐతే ఈ అంశంలో ముఖ్యమైన ప్రశ్న అదికాదు.ఔను? ముఖ్యమైన ప్రశ్న ఏమిటనగా, ఈ నేపధ్య ఉ సమాచారానికి సంభందించి ఆలోచించి చూస్తే దేవుడు ఉందట మనేది

సాధ్యమేనా అనే ప్రశ్న దేవుని ఉనికికి సంభందించిన నేపధ్యపు సమాచారాన్ని మనం మెత్తంగా పరిశీలించి చూస్తే. దేవుడు లేదని ఈ లోకంలోని అవినీతి, కష్టాలు ఒక వెళ్ళ చేపుతున్నట్లినా కూడా ఆయన ఉన్నాదనేందుకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నాకు నమ్మకం కలుగుతున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మీరు చెప్పిన సిద్ధంతాన్ని బలపరుస్తున్న అనేక సంగతులు ఉన్నాయని మీరంటున్నారు. వాటిని గురించి చెప్పింది.

**డా. విల్లియం లేన్ క్రైగ్:** నేను జరిపిన చర్చల లోను, వ్రాసిన వ్యాసాలలోను దేవుడు ఉన్నాడని నేను పలుమార్లు వాదించాను. ఉదాహరణకు ఈ జగత్తు ఉనికిలోకి రావడానికి దేవుడు ముఖ్యమైన కారణమని నేను గట్టిగా నమ్మతున్నాను.అల్పమైన గతంలో, ఈ జగత్తు ప్రారంభమవ్వడానికి దేవుడే ముఖ్యమైన కారణమనుకుంటున్నాను.జ్ఞాన యుక్త మైన జీవరాసుల మనుగడ కొరకు జగత్తును శ్రుతి చెయ్యడానికి దేవుడే ముఖ్యమైన కారణం. ఈ లోకంలో నైతిక విలువలు భాద్యతలు నిలిచి ఉన్నాయంటే, డానికి ముఖ్యమైన కారణం దేవుడు ఉందటమే నంటున్నాను.యేసు జీవితం, మరణం, పునరుత్థానా లకు సంభందించిన చారిత్రిక సత్యాల ద్వారా దేవుడు ఉన్నాడనే సంగతి రుజువు అవుతున్నదంటున్నాను. కనుక, దేవుని ఉనికికి సంభందించిన నేపధ్యపు సమాచారాన్ని పరిశీలించి చూస్తే దేవుడు ఉన్నాడనే సంగతిని ఈ వాదనలు దేవుడు లేడని ఈ లోకంలో ని అవినీతి, కష్టా ఒక వేళ చెపుతున్న ట్లయినా కూడా - ఈ వాదనల్ని బట్టి దేవుడు ఉన్నదని మనం నమ్మితీరాలి. అవినీతి సమస్యను మన ముందుంచు తున్న వారు, నాణానికి మరో వైపున మరేమీ లేదని పోరాటుగా తలుస్తున్నారు.ఐతే, నిజానికి, నాణ్యనికి మరోవైపున దేవుడు న్నాడనికచ్చితంగా నిరూపించే బలమైన సాక్ష్యాధారాల లోకంలోని అవినీతి, భాధలు, దేవుడు లేకుండా చేశాయనే వాదాన్ని పూర్తిగా ఓడించి పారవేశాయి.

డా. జాస్ ఆంకర్ బర్గ్:    :  ఔను bill, లోకంలో అవినీతి సమస్య. నిజానికి, దేవుడు ఉన్నాడని నిరుపిస్తున్న దని మీరు మీ పుస్తకంలో వ్రాసి పాటకులందరిని ఆశ్చర్యపరిచారు వివరించండి.

డా. విల్లియం లేన్ క్రైగ్: ఈ మాట, లోకంలోని బాహ్యామైన నైతిక విలువల కు దేవుడు మంచి వివరణ నివ్వగలడనినేను ప్రస్తావించిన వాదానికి సంభందించినది.మంచి చెడు విభజించే కొలమానంగా దేవుడు ఉండకపోతే, ఇక బాహ్యామైన  నైతిక విలువలు అనేవే ఉండవు ఇవి, జీవపరిణామప్రక్రియ లో నుండి, సామజిక నిభందనలలో నుండి, మన మన్సుల్లోకి వచ్చి నిలిచినవిగా మారతాయి.

కనుక, మనం ఈ విధంగా వాదించగలము.మొదటి సిద్ధాంతం దేవుడు లేక పొతే బాహ్యామైన నైతిక విలువలనేమి ఉండవు.పలు నాస్తికులు ఈ మాట నంగీకరిస్తిన్నారు. రెండవ అంశం. పాపం ఉన్నదని నాస్తికులు వాదిస్తున్నారు.మూడు : కనుక పొతే బాహ్యామైన నైతిక విలువలు కూడా ఉన్నాయి. కొన్ని సంగతులు పాపంతో నిండి ఉన్నాయి. కనుక, నాలుగవ  సిద్ధాంతంగా మనం దేవుడు ఉన్నాదాని చెప్పాలి. దీనికి వ్యతిరేఖంగా, మానసిక స్తాయిలో, దేవుడు ఉన్నాడనే మాటను, అవినీతి భాధలు ప్రశ్నిస్తున్నట్లు కనిపిస్తున్నా, లోతైన వేదాంత పరమైన స్థాయిలో అవినీతి, దేవుడున్నాడని నిరూపిస్తుంది. ఎందుకంటే, దేవుడు లేక పోయినట్లైటే , మంచి, చెడులు లోకంలో ఉండవు.

డా. జాస్ ఆంకర్ బర్గ్:    :  bill , అవినీతికి సంభందించిన ముఖ్యమైన సమస్యను గురించి క్రైస్తవ విశ్వాసం తెలుపుతున్నదనేసంగాతికుడా ప్రజలు గ్రహించడం చాలా ముఖ్యమని నేను తలుస్తున్నాను.

డా. విల్లియం లేన్ క్రైగ్: అది నిజమే, అవినీతి సమస్యకు స్పందనగా అందించబడుతున్న ఈ తంత్ర మైన వ్యాఖ్యానాలు, జీవితంలోని కష్టాలు భాదల వలన విపరీత మానసిక వేదనలో ఉన్న వ్యక్తికి ఆదరణను అందించి ఓదార్చడానికి పనికి రావు

పాపానికి సంబంధించిన మానసిక సమస్య గురించి క్రైస్తవ విశ్వాసం ఏమి చేపుతున్నదనేదే ఇక్కడ మన ప్రశ్న క్రైస్తవ్యం జావాబు చెప్పుతున్నది, జాస్ ! జగత్తును  సృష్టించిన దేవుడు ఎక్కడో దూరంగా, తాను సృష్టించిన లోకాన్ని ఏమిపట్టించు కోకుండా నిలబడడాని ఇది చెప్తున్నది.అంతే కాదు, ప్రేమామయుడైన పరలోకపు తండ్రి మన భాధలను కష్టాలను పంచుకోకుంటాడు.నిజానికి, ఆయన యేసుక్రీస్తు స్వరూపంలో మానవాచరిత్ర లోకి ప్రవేశించి మన బాధలను పాపాన్ని తానే భరించి మన తోటి కలసి పోయాడు.

నేడు లోకంలో ఉన్నత శ్రేణి వేదాంతులలో ఒకరైన ఆల్విస్ Plantinga ఈ సమస్యను గురించి ప్రజలకు ఈ రకమైన వివరణను తెలిపాడు మానవులు వేదనల్లో బాధలలో మగ్గి పోతుండగా, దేవుడు నెమ్మదిగాచూస్తూ కూర్చుంటాడని క్రైస్తవులు తలంచడం లేదు ఆయన మన కష్టాలను పంచుకుంటాడు. త్రిత్వంలో రెండు వ్యక్తి యైన తన కుమారుడు ఎంతో క్రురంగా అవమన కరంగా సిలువ పైన వేలాడుతూండగా, ఆయన అదృశాన్నిచూచి దుఃఖంతో కుమిలి పోయాడు. పాపాన్ని, మరణాన్ని,ఈ లోకాన్ని వేధిస్తున్న అవినీతిని జయించి, మనం ఎన్నడూ ఉహించ లేనంత మహిమకరమైన జీవితాన్ని మనకు ఇవ్వడానికి యేసు క్రీస్తుసిలుపైన నరకపు వేదనలను కూడా భరించాడు మనవ జ్ఞానంతో మనం ఎన్నడూ ఉహించ లేనంత ఘోర హింసల్ని మన కోసం సిలువ పై సహించ డానికి సిద్ధామయ్యాడు .

చూడండి, మన కలలో కూడా  ఉహించ లేనంత ఘోరమైన శ్రమలను యేసు క్రీస్తు  భరించాడు. ఈ లోకమంత పాపపు శిక్షను ఆయన సహించాడు. కనుక అవినీతి గురించిన మానసిక సమస్యను చూసి నప్పుడు,

ఏసుక్రీస్తు ప్రభువు కల్వరిసిలువ పైన మనకోసం. మన పై నున్న ప్రేమను బట్టి అనుభవించిన శ్రమల్ని తలచినప్పుడు, మహిమలో ఆయనతో చేరేందుకు నేను వెల్లెంతవరకు, ఈ లోకంలోని శ్రమల్ని, భాదాల్ని సహించడానికి తగిన శక్తినీదయ చేస్తాడని నమ్ముతున్నాను.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఆరోగ్య సమస్యల వలన గాని, జీవితంలో సంభవించినకీడు వలన గాని, లేక తమ ప్రియుల మరణం వలన కుంగిపోయిన వారికి గాని మీరు చెప్పే ప్రోత్సాహ వచనాలేమిటి?

డా. విల్లియం లేన్ క్రైగ్: యేసుక్రీస్తు గాయాలను గురించి ధ్యానించ మని, నిన్ను, దేవుని వద్దకు తీసుకు రావడానికి ఆయన సిలువ పైన భరించిన శ్రమల్ని గురించి ఆలోచించ మని ప్రోత్సహిస్తూన్నను.ఇది ఈ లోకంలో నీవు భరించ వలసి ఉన్న శ్రమల్ని భరించడానికి తగిన శక్తిని ఇస్తుంది. దీనికి

Joni Eareckson Tada,మంచి ఉదాహరణ, పలువురికి ఈమే అంటే ఇష్టం. పదిహేడేళ్ళ వయస్సులో దెబ్బతగిలి కాళ్ళు చేతులు చచ్చుబడ్డాయి. నలబైఐదేళ్ళు గా weel చైర్ లోనే ఉన్నది. ఇప్పుడు రొమ్ము కేన్సర్. శరీరమంతానొప్పి ఐనా క్రీస్తును అంగీకరించిసంతోషంగా జీవిస్తున్నది. విపరీత కష్టాలనుఅనుభవించినా ప్రజలకు ఉయోగాకరంగా జీవితాన్ని గడుపుతున్నది.ఈ జీవితం లోని వేదన భాధలలో కూడా సంతోషాన్ని కనుగొనడానికి, దేవునితో నిత్యకాలముండెందుకు వీళ్ళేంత వరకు ఆయన యొక్క మంచి తనాన్ని ప్రేమను నమ్మడానికి, గొప్ప ప్రతి ఫలాన్ని పొందడానికి ఆమె జీవితం మనకు మాదిరిగా ఉపయోగపడాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ప్రజలారా ! నేటి కార్యక్రమంలోని అంశాలు నచ్చినట్లయితే దేవుడు మీ యెడల ఆసక్తిని కలిగి ఉన్నాడని, మీరు చేస్తున్న పనుల్లో ప్రమేయం కల్పించు కుని మీకు సహాయపదాలనుకుంటున్నాడని గ్రహించండి.వచ్చేవారం కొన్ని ముఖ్యమైన ప్రశ్నలకు

జవాబులనివ్వబోతున్నాం, యేసు ఎవరు? నాలుగు సువర్తల్లోని మాటల్ని ఆయనే చెప్పాడని ఎలా చెప్పగలం? అది చాలాముఖ్యమైన ప్రోగ్రాం దానిని తప్పకచుడండి.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org